

# రూ.3.63 కోట్ల విలువైన 7.27 క్వింటాళ్ల గంజాయి పట్టివేత

**కొత్తగూడెం ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం పోలీసులు శనివారం అక్రమ రవాణా అవుతున్న రూ.3.63 కోట్ల విలువైన సుమారు 7.27 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేషగిరినగర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో యూపి 82ఏ టి 9894 అను నంబరు గల లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 727.360 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించారు. దీని విలువ సుమారుగా రూ.3,63,68,000 ఉంటుంది. లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. శివమ్ గుప్తా, ( రియల్ ఎస్టేట్ వ్యాపారి, జగడిష్పుర, బోదలా పోలీస్ స్టేషన్ పరిధి, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ )అనే వ్యక్తి శనివారం పట్టుబడిన లారీ డ్రైవర్ భూరి సింగ్ ( నాగుల బుద్ధ గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ ) రవి కుమార్, ( భోగిపురం గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్) అనే ఇద్దరు వ్యక్తులకు ఈనెల 8 వ తేదీన నగదును ఇచ్చి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక గ్రామ అటవీ ప్రాంతంలో నిషేదిత గంజాయిని లోడ్ చేసుకొని రావాల్సిందిగా చెప్పి పంపాడు. 10 తేదీన వీరిరువురు తులసిపాక చేరుకుని అక్కడ ఏడుగురి వద్ద నుండి 727.360 కేజీల గంజాయిని లారీ క్యాబిన్ కు, ట్రక్ నకు మధ్య భాగంలో ఎవరికీ కనపడకుండా ఒక చాంబర్ లాగా తయారు చేసి అందులో అమర్చుకుని తిరిగి భద్రాచలం, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఆగ్రాకు నిషేధిత గంజాయిని తరలిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న కొత్తగూడెం వన్ టౌన్ సిసిఎస్ పోలీసులు వీరిని పట్టుకున్నారు. గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు, రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన లారీని మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. పట్టుబడిన ఇదరు వ్యక్తుల భూరి సింగ్,కుమార్, కొనుగోలు చేసిన వ్యక్తి, శివమ్ గుప్తా, గంజాయి అమ్మిన కొర్రా సీతా రాములు, వంతాల విశ్వనాద్, వంతాల బాబూరావు, కిలో చిన్నారావు, కిలో సాయి బాబు, కిలోశంకర్ రావు, భద్ర లపై కేసు నమోదు చేశారు. శనివారం లారీ తో పట్టుబడిన ఇద్దరినీ జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కొత్తగూడెం 1 టౌన్ సిఐ కరుణాకర్, ఎస్సై విజయ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# బాదేసిన పోలీసు!

- నవమి పేరుతో భారీ వసూళ్లు..లక్షల్లో వసూలు చేసినట్లు ఆరోపణలు
- చివరకు రూ.20 వేల రూపాయల లంచం తీసుకుంటూ చిక్కాడు

**కొత్తగూడెం ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** శ్రీరామ నవమి అక్కడి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఇన్స్పెక్టర్ ) కు భారీగా కలిసి వచ్చింది. కాకపోతే నవమి తరువాత ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. భద్రాచలం నవమి ఏర్పాట్లు పోలీసుల హడావుడి కాస్త ఎక్కువగానే ఉంటుంది. వివిఐపి ల రాకపోకలు ఉంటాయి. ఇవన్నీ అక్కడి ఇన్స్పెక్టర్ కు బాగా కలిసి వచ్చాయి. చేతికి వచ్చిన అవకాశం అక్కడి ఇన్స్పెక్టర్ జార విడుచుకోలేదు. సద్వినియోగం చేసుకున్నారు. మళ్ళీ మళ్ళీ ఈ అవకాశం రాధన్నుకున్నారు. నవమి పేరుతో భద్రాచలం ను భాదేశారు. దాదాపు కొన్ని లక్షలు వసూళ్ళు చేసినట్టు తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఈ సమాచారం పై వరకు వెళ్ళింది. దురదృష్టం ఏమిటంటే ఇంత సంపాదించిన ఆయన తృప్తి కలగలేదు. కంకర లారీ యజమాని వద్ద రూ.20 వేలు లంచం తీసుకుని అవినీతి నిరోధక శాఖకు చిక్కి కటకటాల పాలయ్యారు.



## భద్రాచలం ఎస్సై విఆర్‌కు


### కొత్త ఎస్సైగా స్వప్న



కొత్తగూడెం ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి: భద్రాచలం పోలీస్ స్టేషన్ పై ఏసీబీ దాడి, దాడిలో అక్కడి ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ రమేష్,, ఆయన గన్ మాన్ రామారావు, మరో ప్రైవేట్ వ్యక్తి కార్తీక్ పట్టుబడటంతో అక్కడి ఎస్సై విజయలక్ష్మి పై కూడా బదిలీ వేటుపడింది. ఆమె ని వేకెన్సీ రిజర్వ్ లో పెడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఉత్తర్వులు జారీ చేసారు. భద్రాచలం ఎస్సై గా చంద్రుగొండ ఎస్సై గా ఉన్న జి. స్వప్నను నియమించారు.



పద్మశ్రీ వనజీవి రామయ్య పార్థివదేహానికి నివాళు లర్పిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.వార్త6లో

# నవభూమి

జిల్లా అనుబంధం

13 ఏప్రిల్,2025 ఆదివారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


# చెట్టంత మనిషి ఇక లేరు



- గుండెపోటుతో పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి
- శోకసంద్రంలో ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజానీకం
- వేలాదిగా తరలివచ్చిన ప్రకృతి ప్రేమికులు
- సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, కేసీఆర్ సంతాపం
- నివాళులర్పించిన మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాంరెడ్డి
- నేడు రెడ్డిపల్లిలో రామయ్య అంత్యక్రియలు

ఖమ్మం–

హరిత ప్రేమికుడు పద్మశ్రీ దరిపెల్లి రామయ్య(వనజీవి రామయ్య)(87) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఖమ్మంజిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వనజీవి రామయ్య మృతితో ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు.

మరణానికి ఒక్కరోజు ముందు సైతం తన దైనందిన కార్యక్రమంలో భాగంగా విత్తనాలు సేకరించి ఇంటికివచ్చిన రామయ్య తన స్వగృహంలో రాత్రివేళ భోజనం చేసి పడుకున్నారు. నిత్యం తెల్లవారుజామున ఐదుగంటలకు లేచే అలవాటు ఉన్న రామయ్య లేవకపోయేసరికి అతని భార్య జానకమ్మ అనుమానంతో దగ్గరికి వెళ్లి చూడగా నిస్సహాయస్థితిలో ఉన్నాడు. దీంతో ఇంటిపక్కన వాళ్ల సహాయంతో హుటాహుటిన ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు తరలించారు.

రామయ్యను పరిశీలించిన వైద్యులు గుండెపోటుతో అప్పటికే మృతిచెందినట్లు తేల్చారు. రామయ్య భౌతికకాయాన్ని తిరిగి రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న తన ఇంటికి కుటుంబ సభ్యులు తరలించారు. పచ్చటి చెట్టు ప్రాణం విడిచింది అనే వార్తలు ఒక్కసారిగా సోషల్‌మీడియా, మీడియా ప్రచార సాధనాల ద్వారా విషయం తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు.ఒక్కటికాదు.. రెండుకాదు ఏకంగా 50యేండ్ల నుంచి మొక్కల పెంపకం చేపట్టి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న రామయ్య మరణవార్తతో ఆయన అభిమానులు, ప్రకృతి ప్రేమికులు భావోద్వేగానికి లోనయ్యారు. వనజీవిని కడసారి చూసేందుకు అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు పెద్దఎత్తున రెడ్డిపల్లికి క్యూ కట్టారు. భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళ్లు అర్పించారు. రామయ్య మనుమలు ఇతర రాష్ట్రాల్లో ఉన్నందున వారిరాక అనంతరం ఆదివారం రెడ్డిపల్లి గ్రామంలో అంత్యక్రియలు జరుగనున్నాయి.

**రామయ్య కుటుంబ నేపథ్యం..**

మధ్యతరగతికి చెందిన దరిపెల్లి లాలయ్య–పుల్లమ్మ దంపతులకు 1937 జూలై 1వ తేదీన రామయ్య జన్మించారు. 87 ఏండ్ల వయస్సు కలిగిన రామయ్య సుమారు 50 ఏళ్లుగా విత్తనాలు సేకరించడం, మొక్కలను పెంచడమే వృత్తిగా పెట్టుకొని జీవన ప్రయాణం సాగిస్తున్నారు. రామయ్య–జానకమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో ఇద్దరు కుమారులు చనిపోయారు.

ఇంట్లో అనేక విషాదకరమైన సంఘటనలు చోటుచేసుకున్నప్పటికీ మొక్కవోని దీక్షతో ఒక్కటి కాదు.. రెండు కాదు ఏకంగా కోటి మొక్కలు నాటి వనజీవి యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచారు. దీంతో రామయ్య కృషికి ఫిదా అయిన కేంద్ర ప్రభుత్వం 2017 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. ఖమ్మంరూరల్ మండలంలో ప్రధాన రహదారుల వెంట ఉన్న ఏ చెట్టును చూసినా వనజీవి రామయ్య గుర్తుకు వస్తాడు అని చెప్పడంలో ఎంతమాత్రం సందేహం లేదు.ఆరునెలల క్రితం ఖమ్మం–మహబూబాబాద్ ప్రధాన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా రామయ్య నాటిన చెట్లను కూల్చివేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా వాటిని సంరక్షించుకునేందుకు ఆయన అనేకమంది అధికారుల చుట్టూ తిరిగి ప్రాధేయపడ్డారు. అయితే వాటిస్థానంలో వాటికి బదులుగా మరోచోట మొక్కలు నాటుతామని ప్రభుత్వ అధికారులు భరోసా ఇచ్చారు. మొక్కలపై ఉన్న ప్రేమతోనే వనజీవి వారి కుమారులు, కుమార్తెతోపాటు మనుమలు, మనుమరాళ్లకు సైతం చెట్లపేర్లు పెట్టుకున్నాడు అంటే ఇతనికి హరితవనాల పట్ల ఉన్న ప్రేమ ఎంతటిదో తెలుస్తున్నది.పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల అనేక మంది ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, తెలంగాణ, ఏపీ సీఎంలు రేవంత్‌రెడ్డి, నారాచంద్రబాబు నాయుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, నారా లోకేష్, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోత్ చంద్రావతి, సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంతాపం వ్యక్తం చేశారు.

# సర్వర్ అంతరాయంతో రాజీవ్ వికాస్ పథకం ఆశావాహులకు ఇబ్బందులు



**ఎర్రుపాలెం,నవభూమి, ఏప్రియల్ 12 :** రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14వ తారీకు వరకే ప్రభుత్వ గడువు ఉండటం తో మీసేవ కేంద్రాలు బిజీగా మారిపోయాయని,సర్వర్లుసహకరించక పోవడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిసిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి ఎటువంటి ఉపాధి కలగక పోవడం వలన యువత నుండి రోజురోజుకు ఆశవాహుల సంఖ్య పెరిగిపోతుందని అన్నారు.సంబంధిత సైట్ పనిచేయకపోవడందరఖాస్తుదారులు

తీవ్రనిరాశకుగురవుతున్నారనితెలిపారు.ఆన్ లైన్ సెంటర్ ల వద్ద నిరుద్యోగులు, ఆశావాహులు పెద్దసంఖ్యలో కనపడు తున్నారనిఅన్నారు.ప్రభుత్వంలబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమయాన్ని పెంచాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ యువ వికాస్ పథకానికి ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# భక్తులకు వెంకటేశ్వరుని ముత్యాలకవచ అలంకార రూపదర్శనం



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రియల్12 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు శనివారం ముత్యాల కవచ అలంకార రూపంతో భక్తులకు దర్శన మిచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతాలతో సర్వాంగ అభిషేకం నిర్వహించారు.స్వామివారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో కంకణాల ధారణ,మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక కల్యాణమును అంగరంగవైభవంగానిర్వహించారు.భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించు కుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,అర్చకులు వెంకటరమణ,రాజీవ్ శర్మ, కే రామకృష్ణ శాస్త్రి,రఘురామకృష్ణ శాస్త్రి, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కొలిపాక వెంకటేశ్వర్లు మృతి

## ■ వివిధ పార్టీల నేతల నివాళి

**కొణిజర్ల నవభూమి ఏప్రిల్ 12:**మండల కేంద్రం కొణిజర్లకు చెందిన సీపీఎం సీనియర్ కార్యకర్త కొలిపాక వెంకటేశ్వర్లు శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ తదితరులు వెంకటేశ్వర్లు మృతదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నున్నా మాట్లాడుతూ వెంకటేశ్వర్లు విద్యార్థి దశ నుంచే ఉద్యమంలో పనిచేస్తూ సీపీఎం పార్టీలో చేరాడని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాలతోపాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని జీవితంలో ఎన్నిఅటుపోట్లు ఎదురైన తుదిశ్వాస విడిచేవరకు ఎర్రజెండా వీడలేదన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలన్నారు. మృతునికి భార్య నలుగురు పిల్లలు ఉన్నారు. వెంకటేశ్వర్లు ప్రవేట్ ఎలక్ట్రిషియన్ సంఘం మండల బాధ్యుడిగా పనిచేస్తున్నారు. ఈకార్యక్రమంలో సుంకర సుధాకర్ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు కాంగ్రెస్ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు తాతా వెంకయ్య సీఐటీయూ జిల్లా నాయకులు మోత్కూరి వెంకటేశ్వరరావు తాళ్లపల్లి విజయ బీఆర్ఎస్ నాయకుడు బోడపోతుల బాబు తదితరులు పాల్గొన్నారు. పల్లిపాడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు గాజనబోయిన శేషయ్య శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం విదితమే...శనివారం శేషయ్య మ్రుతదేహంపై సీపీఎం జిల్లా



కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. శేషయ్య మృతి పార్టీకి తన కుటుంబానికి తీరనిలోటన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాద జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ బాణాల శ్రీనివాస రావు సీనియర్ నాయకులు కొప్పుల క్రిష్ణయ్య పారుపల్లి శ్రీనాథ్ పెద్ది నాగయ్య మోత్కూరి వెంకటేశ్వరరావు సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం చింత నిప్పు కృష్ణారావు, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొని నివాళులుర్పించారు.

# క్రమశిక్షణతో కూడిన చదువు ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

## ■ ఎంఈఓ రామారావు



**చింతకాని, నవభూమి, ఏప్రిల్ 12:** క్రమశిక్షణ, పట్టుదలతో కూడిన చదువు విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ఎంఈఓ రామారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని రామకృష్ణాపురం సెయింట్ థెరీసా హై స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెయింట్ థెరిసా హై స్కూల్ లో చదివిన విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. తరగతి గదులు దేవాలయాలని, అట్టి దేవాలయాల్లో విద్యను బోధించిన ఉపాధ్యాయులు దేవుళ్ళతో సమానం అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అందుకు పదవ తరగతి పరీక్షల ఫలితాలు నిదర్శనం అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా




100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బందిని కొనియాడారు. అంతకుముందు ఖమ్మం బిషప్ డాక్టర్ ప్రకాష్, బ్రదర్ వర్గీసి మంజలి, బ్రదర్ అరకల్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్, కరస్పాండెంట్ స్టీఫెన్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిలీప్, నాగేశ్వరరావు, ఏసుబాబు, లింగరాజు, రవి బాబు, పవన్, రోజా, సుజాత ఫుల్ నాని అన్నపూర్ణ, నాగమణి ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి

## ■ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా

**కొత్తగూడెం ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా కోరారు, అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోడానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం నిరుద్యోగులు తీవ్రంగా రోజుల తరబడి ఇబ్బందులు పడుతూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికే లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు, దీన్ని బట్టి చూస్తే మీరు ఉద్యోగ సమస్య ఉద్యోగ ఉపాధి అవకాశం లేని వారు ఎంత ఉన్నారో అర్థమవుతుందన్నారు నీరు ఉద్యోగులకు దాదాపు పది రోజులైనా గానీ ధ్రువీకరణ పత్రం రావడం లేదని ఇదేమిటని తాసిల్దార్ కార్యాలయంలో అడిగితే సాఫ్ట్వేర్ ఇబ్బంది ఉందని సమయం పడుతుందని చెప్పడంతో



దరఖాస్తు చేసుకోవాలన్నా నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందన్నారు. కొన్ని బ్యాంకులకే ఈ పథకం అనుసంధానం ఉన్న నేపథ్యంలో కొత్తగా బ్యాంకులు అకౌంట్లు తీసుకోవడానికి సమయం పడుతుందని దరఖాస్తు స్వీకరణకు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉండడంతో నిరుద్యోగులు తాసిల్దార్ కార్యాలయాల వద్ద బ్యాంకుల వద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారని తరచు సర్వర్ డౌన్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు వారసగా నేటి నుంచి మూడు రోజులు పాటు బ్యాంకు సెలవల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యను అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఇంకో వారం రోజులపాటు దరఖాస్తు తేదీనే పొడిగించాలని కోరారు..

## సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రియల్ 12:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు కృష్ణా జిల్లా విజయవాడ పట్టణానికి చెందిన నిమ్మగడ్డ శ్రీనివాసరావు–శ్వేతా దంపతులు వారి కుమార్తె నిమ్మగడ్డ శ్రీహిత వితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతలసహకారంతోఅన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో సేవాసమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యా సాగర్,ఉపాధ్యక్షురాలుగిరిజలక్ష్మి,సహాయ కార్యదర్శి చింతకిషోర్,కోశాధికారి వీర మాచినేని వెంకటకృష్ణ,చొప్పవరపు శ్రీనివాసరావు,కాకుమాను లీలాకృష్ణ,సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో బిజెపి గావ్ ఛలో-బస్తీ ఛలో కార్యక్రమం



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రియల్ 12:** బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో–బస్తీ చలో కార్యక్రమంలోభాగంగాబిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వర రావుఆధ్వర్యంలోశనివారంమండలంలోని పలుగ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించా రు.కాచవరం,నారాయణపురం,రేమిడిచర్ల,వెంకటాపురం,నరసింహాపురం,సత్య నారాయణపురం గ్రామాలను శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అకాల వర్షానికి మొక్కజొన్న పంట తీవ్రంగా దెబ్బతిన్నదని,నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు.అయ్య వారిగూడెం సహకార సంఘంలో రైతులకు కేవలం వడ్డీ మాత్రమే మాఫీ జరిగిందని,రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.బూత్ కమిటీల ద్వారా గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించేలా పోరాడుతామన్నారు.పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై నాయకులకుఆయన వివరించా రు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నూతక్కినరసింహారావు,కత్తి రవి,లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,గడ్డం శ్రీహరి,దివ్వెల రంగారావు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల బిక్షాటన

**చేగుంట ఏప్రిల్ 13 నవభూమి:**–చేగుంట మండలం వడియారం గ్రామంలో గత రెండు రోజులుగా సఫాయి కార్మికులు విధుల్లోకి వెళ్లకుండా గాంధీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు బిక్షాటన చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా తమకు వేతనాలు రాక కుటుంబం గడవలేకపోతుందని, ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు, జీతాలు రాకపోవడంతో వీధుల్లోకి రాకపోతే సంబంధిత పంచాయతీ కార్యదర్శి తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని జీతం లేకుండా ఎలా పనిచేస్తామని వారు ఆవేద వ్యక్తం చేశారు. వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా గ్రామంలో సఫాయి కార్మికులు విధుల్లోకి రాకపోవడంతో చెత్తాచెదారం గ్రామంలో పేరుకుపోయిందని ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి వేతనాలు చెల్లించే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు బండారి పెద్దరాములు, బండారి కృష్ణ, దాసంచంద్రం, వెల్దుర్తి ఎల్లం, రవి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

■ టీ యుసిఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి



**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 12 :** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని టీ యు సి ఐ సత్తుపల్లి ఏరియా కార్యదర్శి అమర్లపూడి శరత్ డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నాలుగు లేబర్ కోడులను ,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. వైరాలో ఆదివారం జరిగే టి యు సి ఐ ప్రథమ మహాసభల్లో ఈ అంశం ప్రధానంగా చర్చకు రానిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యవసాయ మార్కెట్ చట్టాలను వెనక్కి తీసుకోవాలన్నారు.ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. శనివారం నీలం రామచంద్రయ్య భవనం లో సమావేశం నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లాలో ఎన్నుకోబడ్డ 350 మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. కార్మికుల సమస్యలపై జరిగే చర్చో వారంతా పాల్గొంటారు. ఈ మహాసభ లను ప్రారంభ ఉపన్యాసులుగా టియుసిఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూర్య ప్రారంభిస్తారన్నారు. టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ ప్రధానోపాన్యాసం చేస్తారన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకేనపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , మున్సిపాలిటీ కార్మికులకు జీతాలు సరైన సమయనికి ఇవ్వాలని రోజురోజుకు న పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా వేతనాలు కూడా పెంచాలని ఇతర సమస్యల పరిష్కారానికి చర్చలు జరుగుతాయన్నారు. టియుసిఐ ప్రథమ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే పాయం

■ ఘన స్వాగతం పలికిన పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

**బూర్గంపాడు ఏప్రిల్ 12 నవభూమి:** బూర్గంపాడు మండలం లో కృష్ణాసాగర్ పంచాయతీలో ఐటిసి వారిచే నూతనంగానిర్మించిన బస్ సెల్టర ఎమ్మెల్యే పాయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి కృష్ణసాగర్ ప్రజలు బస్సు షెల్టర్ లేక ఎన్నో ఇబ్బందులు పడేవారు ఈ రోజుతో వారి సమస్యలు తీరాయని ఇంకా అనేక సమస్యలు వారు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, వాటిని సాధ్యమైనంత త్వరలో పరిష్కారం అందిస్తామని తెలిపారు. అలాగే లక్ష్మీపురం గ్రామంలో అంగన్వాడీ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు బాలింతలకు చక్కని సదు అవకాశమని లక్ష్మీ పురంలో ఉన్న ప్రజలు కూడా ఈ అంగన్వాడి సెంటర్ ను ప్రారంభం చేయడం ద్వారా ఆనందం వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని ప్రజల సమస్యలు కచ్చితంగా తమ దృష్టికి తీసుకువస్తే అన్ని విధాలుగా ప్రజలకు



ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని, ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథకాలు నడిపిస్తానని పాయం తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పోతి రెడ్డి వెంకటేశ్వరరెడ్డి గారు(ఉపసర్పంచ్ లక్ష్మి పురం), మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు ఉన్నారులి

## భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం

■ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్య క్రమంలో

■ ఎమ్మెల్యే రాందాస్, డిసిసి పువ్వాళ్ల దుర్గా ప్రసాద్



**జూలురుపాడు,ఏప్రిల్ 12 (నవభూమి ప్రతినిధి):**–బ్రిటీష్ పాలకుల కబంధ హస్తాల నుంచి అహింసా శాంతియుత పద్ధతుల ద్వారా పోరాటం చేసి స్వాతంత్ర్యాన్ని సాధించిన గాంధీ స్ఫూర్తితో భారత దేశానికి పరిపాలన పద్దతులను రాజ్యాంగ రచన ద్వారా ప్రజలంతా సమానమేనని చాటిన అంబేద్కర్ మార్గదర్శనంలో రాజ్యాంగం ఇచ్చిన హక్కులు బాధ్యతలు చేపట్టి దేశ సమగ్రతను కాపాడటం కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ రూప కల్పన చేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో బి జె పి మంత్రులు రాజ్యాంగం పై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్ని కూలదోసి ఆర్ ఎస్ ఎస్ అజెండాను అమలు చేయాలని తద్వారా మైనారిటీల హక్కులను కాలరాసే దుర్బుద్ధి తో కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు.పార్లమెంట్ సాక్షిగా హెూమ్ మంత్రి అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానిస్తున్నారని అన్నారు.రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుటం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని స్పష్టంచేశారు.అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకిత భావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి ఐక్యంగా సాగాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో



మెజారిటీ సాధించాలని తద్వారా ఇందిరమ్మ రాజ్యం లో పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే రాందాస్ మాట్లాడుతూ ప్రజా పాలన లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను కృష్ణా నది జలాలతో అనుసందానం చేయటం తో నా జన్మ ధన్యమైందన్నారు.రాబోయే రోజులలో జూలూరు పాడు మండలానికి గోదావరి జలాలు తీసుకువచ్చే బాధ్యత తనదే అన్నారు.దానికి సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కాలువ టెండర్లు త్వరలో ఖరారు కానున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోతు మంగిలాల్, మాజీ ఎం పి టి సి దుద్దుకూరు మధు,వేల్పుల నరసింహారావు, కార్య క్రమ మండల ఇంచార్జీ ఏనుగుల అర్జున్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,పుచ్చ కాయల వీరభద్రమ్,వడ్డే నారాయణ,యూత్ కాంగ్రెస్ పార్టి నాయకులు నవీన్ రాథోడ్,కంచర్ల హరీష్,రోకటి సురేష్, లచ్చు,లాలు నాయక్,ప్రియాంక,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సన్న బియ్యం బువ్వ ఆరగించిన ఎమ్మెల్యే... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కు సన్న బియ్యం పంపిణీ కార్య క్రమం ఉగాది నుంచి ప్రారంభించింది.రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు పర్యటనల సందర్భంగా సన్న బియ్యం లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి సన్నబియ్యం బువ్వ ఆరగిస్తూ ప్రజలతో మమేకమౌతున్నారు.శనివారం మండల పర్యటనలో బాగంగా బేతాళపాడులో సన్న బియ్యం లబ్దిదారును ఇంటిలో భోజనం చేసి వారి ఆనందంలో పాలు పంచుకున్నారు.

# పాల్వంచలో నూతనంగా నాయుడు ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నాయుడు ఫ్యామిలీ రెస్టారెంట్ ను శనివారం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. పాల్వంచ పట్టణంలోని నెహ్రూ నగర్ వ్యాపారస్తులు గంట్యాడ బోసు బాబు ఆధ్వర్యంలో ఈ వెజ్ అండ్ నాన్ వెజ్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రెస్టారెంట్ యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా,కాంగ్రెస్ నాయకులు రామలింగం, ఎర్రం శెట్టి ముత్తయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాల్వ దేవదాస్, వై వెంకటేశ్వరరావు, కనగాల నారాయణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, బండి లక్ష్మణ్, ఎన్ పి నాయుడు, మల్లేష్ నాయుడు, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, ఎర్రం శెట్టి మధు, పులి సత్యనారాయణ, మల్లికార్జున్, బండి నాగరాజు, అజిత్, షేక్ బాషా, దప్పు రాము, బండి అంబేద్కర్, షేక్ చాంద్ పాషా , వేణు తదితరులు పాల్గొన్నారు







# నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారే

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 12 నవభూమి:** మండలంలోని బుచ్చన్నగూడెం గ్రామంలోని రాచకొండ రవి - జయమ్మ దంపతుల కుమార్తె స్రవంతి వివాహానికి హాజరైన అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరబోయిన నాగేశ్వరావు, ఎమ్మెల్యే జారే అభిమాని కొండ్రు రత్నంబాబు తదితరులు పాల్గొన్నారు.



# వనజీవికి కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం ఘన నివాళి




వనజీవి రామయ్య (87) ఆత్మకు శాంతి చేకూరాలని, రామయ్య జీవితం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకమని కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలకు వనజీవి చేసిన కృషి అభినందనీయమన్నారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రకృతి యోధున్ని కోల్పోయిందని తెలిపారు. ప్రపంచ పర్యావరణరక్షణకు రామయ్య మొక్కలు నాటే విధానం అనన్య సామాన్యమన్నారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసు తీసుకెళ్లేందుకు వారు అనుసరించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు.ఉమ్మడి ఖమ్మం



జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన కోటి మొక్కల ప్రధాత స్ఫూర్తి మరువలేమన్నారు. రామయ్య కృషికి కేంద్రం పద్మశ్రీ అవార్డుతో ఘనంగా సత్కరించింది. ఆయన మరణం పర్యావరణానికి తీరని లోటు. ప్రపంచ పర్యావరణ వేత్తని కోల్పోయాం.ఆయన ఆశయాలను పనికిపుచ్చుకుందాం. చెట్లని ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి, పచ్చదనాన్ని భావి తరాలకు వ్యాప్తి చేసిన వనజీవి మరణించడం ధరిత్రికి తీరని లోటు. కొత్తగూడెంలో 2021, 2022లో నిర్వహించిన ఔషధ మొక్కల ప్రదర్శనకు, ఆరోగ్య మహాసభలకు, వచ్చి వారు ఇచ్చిన విలువైన సందేశాన్ని ఈ సందర్భంగాకు గుర్తు చేసుకున్నారు. ఖమ్మంలోనే ఆయన స్వగ్రామం రెడ్డిపల్లి చేరుకొని, ఆయన పార్దివ దేహానికి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనకు నివాళులు అర్పించిన వారిలో పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్య, రాయి లక్ష్మి, ఆశ్రమం కోఆర్డినేటర్ సుగుణారావు, శ్రీరంగం సంపత్ కుమార్, మొక్కల సాంబయ్య, బంగారి శంకర్, హరితమిత్ర దైద వెంకన్న, ప్రకాష్, జైరాజ్ లు ఉన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర సర్కార్

- ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను హరించివేస్తూ పాలన సాగిస్తున్న బిజెపి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సుజాతనగర్లో భారీ ర్యాలీ
- మానవహారం నిర్మించి కేంద్రంపై నిరసనగళం విప్పిన సిపిఐ



**కొత్తగూడెం ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కార్చర్ల 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటిపైకి తెచ్చిన మన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనా సాగిస్తోందని, పార్లమెంటులో ఉన్న మందబలంతో ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న కేంద్ర సర్కారుపై ప్రజలు తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుంది సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత నిరసనల పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్



చిత్రపఠాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శని నిర్వహించిన అనంతరం మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాని డాక్టర్ అంబెద్కర్ అందించాడని అన్నారు. త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. సవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితుకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటగలుపుతున్నారని, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సైతం యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే దుశ్చర్యాలకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలను తిప్పికొట్టి దేశాన్ని బిజెపి నుంచి రక్షించుకోవాలను కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అయన కృషికి రాజకీయాలకు అతీతంగా సహరించాలని, కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ది చెపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎమ్ ధనలక్ష్మి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, నాయకులు ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల రమేష్, టి పాపారావు, గణేష్, గోవిందు, ఉపేందర్, దుర్గ, మల్లేష్, రసూల్, అంకూస్, కొమారి కృష్ణ, మురళి, సాపావట్ రవి, మాన్యా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడిలో వైభవంగా చండీ హెూమం

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో శనివారం పౌర్ణమిని పురస్కరించుకొని చండీ హెూమం దేవస్థాన ఆవరణలో యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో, వేద మంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొని వచ్చి, మండపారాధన, గణపతి పూజల అనంతరం చండీ హెూమం కార్యక్రమం



నిర్వహించినారు. ఈ హెూమంలో 25 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516 లు రుసుము చెల్లించి చండీ హెూమంలో పాల్గొన్నారు. అర్చకులు, వేద పండితులు చండీ హెూమం లో పాల్గొన్న వారికి ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు. చండీ హెూమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారి అన్న ప్రసాద వితరణ నిర్వహించారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి తెలిపారు.





# ఆదివాసీ హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## ఆళ్లపల్లి మాజీ ఎంపిపి కొండ్రు మంజు భార్గవి



**ఆళ్లపల్లి ఏప్రిల్ 12 నవభూమి:** ఏజెన్సీ లో ప్రతి ఆదివాసీ ఆదివాసీ చట్టాలు హక్కులు పై సంపూర్ణ అవగాహనతో ఉన్నప్పుడు మాత్రమే ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారనీ ఆళ్లపల్లి మాజీ ఎంపిపి కోండ్రు మంజు భార్గవి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మనకీ అందాలన్న చెందలన్న హక్కులు చట్టాలు పై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలనీ అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల కూ స్వయం పాలన రావాలంటే చట్టాలు జీవోలు హక్కులు పై సంపూర్ణ అవగాహనతో ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కుంజా బొజ్జి 4వ వర్ధంతి

## ■ రాష్ట్ర, జిల్లా కమిటీ జిల్లా నాయకులు





**భద్రాచలం ఏప్రిల్ 12 నవభూమి ప్రతిని:** ఏజెన్సీ ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ కుంజా బొజ్జి ఆదర్శనీయుడని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు అన్నారు. కామ్రేడ్ కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట ఎమ్మెల్యే కాలనీలో . పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ కుంజ బొజ్జి భద్రాచలం నియోజకవర్గం లో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా తన బాధ్యతలను నీతి,నిజాయితీలతో ఆదర్శవంతంగా నిర్వహించారని కొనియాడారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. సిపిఎం అధికారంలో లేకున్నా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించిందని నియోజకవర్గ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేసిందని అన్నారు. ఏజెన్సీ సమస్యల పైన కామ్రేడ్ కుంజా బొజ్జి అసెంబ్లీలోను, బయట పోరాటాలలోను తనదైన శైలిలో ప్రస్తావించే వారని అన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెరగాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కావాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని పార్టీ నిర్వహించే వర్గ పోరాటాలలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. కామ్రేడ్ కుంజా బొజ్జి కార్యకర్తల పట్ల ఎంతో ప్రేమతో మెలిగే వారని అన్నారు. నిరంతర అధ్యయనశీలి కామ్రేడ్ కుంజ బొజ్జి అని అన్నారు. పత్రికలు సాహిత్యం ను చదవాల్సిన ప్రాధాన్యత గురించి నొక్కి చెప్పేవారని అన్నారు. నేడు దేశంలో కులం మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసి రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారని, వారి భావాజాలానికి వ్యతిరేకంగా సాంస్కృతి రంగంలో మన కృషి పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలపై అధ్యయనం చేయడం ద్వారా వాటి పరిష్కారం కోసం పోరాటాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ కుంజ బొజ్జి. స్ఫూర్తితో నిరంతరం వర్గ పోరాటాలు కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని ఆయన స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించాలని పిలుపునిచ్చారు ముందుగా కామ్రేడ్ కుంజా బుజ్జి.స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించగా బొజ్జి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పూలమాల వేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు పూలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మాచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా పార్టీ సీనియర్ నాయకులు జీఎస్ శంకర్రావు, బిబిజి తిలక్, ఎం.వి.ప్రసాదరావు,కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి,పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాస్, డి రాఘవయ్య, ఉస్తేలాజ్యోతి, కుంజాశ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, డి కనక శ్రీ, చొక్కా మాధవరావు, చాట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో అభివృద్ధికి శ్రీకారం

## ■ పాల్గొన్న ఏరియా జిఎం షాలేం రాజు








**కొత్తగూడెం ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియాలోని వివిధ అభివృద్ధి పనులకు శనివారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు శంకుస్థాపం, ప్రారంభోత్సవం చేశారు.సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం దత్తత గ్రామమైన పెనగడపను సందర్శించిన సందర్భంలో ఆదేశించిన విధంగా రెవెన్యూ బడ్జెట్ నుండి రూ.90 వేల వ్యయంతో అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడి పాఠశాల లో గ్రంథాలయ నిర్మాణాన్ని మరియు 2.2 లక్షల వ్యయంతో పెనగడప గ్రామంలోని అంగన్వాడి పాఠశాల నందు ఏర్పాటు చేసిన గ్రంథాలయమును ప్రారంభించారు. అనంతరం రామవరం లోని అంబేద్కర్ పార్క్ లో రూ.3.5 లక్షల వ్యయంతో నిర్మించిన వాకింగ్ ట్రాక్, టాయిలెట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు అంబేద్కర్ పార్క్ ను ఆధునికరించి వాకింగ్ ట్రాక్, టాయిలెట్స్ నిర్మాణం ద్వారా అక్కడికి వాకింగ్ కి వస్తున్న వారికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రామవరం లోని గణేష్ చౌరస్తా లోని పార్క్ కు 12 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్, టాయిలెట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రంథాలయాలను పెనగడప గ్రామంలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని అలాగే చిన్నారులకు వినోదాత్మక పాఠ్య పుస్తకాలను ఏర్పాటు చేస్తామన్నారు అలాగే అంగన్వాడి లోని చిన్నారులకు కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నామన్న వారి విజ్ఞప్తికి మా వంతు సహాయంగా 20 కుర్చీలను వితరణ చేస్తున్నామని తెలియజేశారు. రామవరం లోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అక్కడ నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉన్న అంబేద్కర్ పార్క్, గణేష్ చౌరస్తాలోని పార్క్ లను ఆధునికరణ కొరకు కార్మిక ప్రతినిధులు మరియు రాజకీయ ప్రతినిధుల ద్వారా అనేక పర్యాయాలు వారి విజ్ఞప్తులను తెలియజేస్తూ దరఖాస్తులను ఇచ్చినారు ఇట్టి దరఖాస్తులను ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ ఆధునికరణ పనులను చేపట్టడం జరిగిందని ఈ పార్కులను వీక్షకులు అందరూ వినియోగించుకొని వారి యొక్క ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ ఓ టి జి ఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, సివిల్ అధికారులు అచ్యుతరామయ్య, రాజారాం, యూనియన్ ప్రతినిధులు ఆకునూరి కనకరాజు, రాజశేఖర్ ఫిట్ సెక్రటరీ సిహెచ్ సాగర్, ఇతర ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుమ్మడి మహేష్ కేసును సిబిఐకి బదిలీ చేయాలి



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 12:** గార్ల మండలం సీతంపేట గ్రామంలో కిరాతకంగా హత్యకు గురైన గుమ్మడి మహేష్ కేసును సిబిఐకి బదిలీ చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈసాల సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహేష్ కుటుంబాన్ని శనివారం పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గంధ సిరి కృష్ణ, గంధసిరి మంజుల లతో మరి కొందరి తో కలిసి సీతంపేట గ్రామంలోని తన నివాసంలో నిద్రిస్తున్న మహేష్ ను పథకం ప్రకారమే హత్య చేశారన్నారు. హత్య బాధ్యతలైన కృష్ణ, మంజులనే పోలీసులు అరెస్టు చేశారే తప్ప మిగిలిన వారిపై ఏలాంటి చర్యలు చేపట్టాలేదన్నారు. ఈ కేసులో అధికారులు, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన విధానం కాదని, ఈ కేసు పూర్తి స్థాయిలో దర్యాప్తు, మిగిలిన దోషులపై చట్టపరమైన చర్యలకు సిబిఐకి అప్పగించాలని, ఇందుకై జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పరిషత్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సిద్దబోయిన భాస్కర్, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షుడు వి సి దొర, ఖమ్మం జిల్లా కార్యదర్శి యల్లబోయిన రాం ప్రసాద్, ఈక నాగేశ్వరరావు, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కల్యాణం



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 12:** గార్ల శ్రీ లక్ష్మీ నారాయణ దేవాలయం లో శని వారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. అలంకృతులైన గోదాదేవి - రంగ నాథుల ఉత్సవ మూర్తుల విగ్రహాలను ఆలయ ప్రాంగణంలోని మండపం లో ప్రతిష్టింపజేసి ఆలయ వంశపారంపర్య అర్చకుడు కాండూరి లక్ష్మీనారాయణ స్వామి వేదమంత్రాలు వల్లిస్తూ కళ్యాణ తంతు పూర్తి చేశారు. పీటలపై గార్ల కు చెందిన బనుకు శ్రీనివాస్ యాదవ్ - ప్రమీల, బనుకు ఓబుల్ రాజు - అన్నపూర్ణ, దండ బోయిన మురళీ కృష్ణ - నీతారాణి పీటలపై కూర్చుని కన్యాదానం చేయగా మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పైడిపల్లి ఆలయంలో జక్కు సత్తయ్య దంపతుల ప్రత్యేక పూజలు

**జన్నారం, నవభూమి:-**శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని పైడిపల్లి హనుమాన్ ఆలయంలో మండల కేంద్రానికి చెందిన వ్యాపారి జక్కు భాగ్యలక్ష్మి-సత్తయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి సందర్భంగా ఈ ఆలయంలో పూజా కార్యక్రమాలు, అభిషేఖాలు,హొమాలు అన్నదానం నిర్వహిస్తారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు హొమాలు నిర్వహించారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం ఆలయంలో పూజలు నిర్వహించినట్లు జక్కు సత్తయ్య దంపతులు తెలిపారు. ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బుక్య జాన్సన్ నాయక్ ఆలయాన్ని సందర్శించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో...

- మనమంతా మొక్కలు నాటాలి
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి వాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి తుమ్మల







**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 12:** పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటి సంరక్షించడమే..ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం గ్రామంలో స్వర్గస్తులైన పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడిగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించారని, ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని, జీవితంలో చివరి క్షణం వరకు మొక్కలు నాటారని మంత్రి తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య వృక్షో రక్షతి రక్షితః అంటూ జీవితాంతం మొక్కల పెంపకంతో గడిపారని, మొక్కలు పెంచితే మానవ సమాజానికి మంచిదనీ, పచ్చదనం ఉంటేనే మనుషులు బతుకుతారు అనీ నమ్మే రామయ్య, చదువు లేకపోయినా, చిన్న కుటుంబం ఐనా మొక్కలు పెంచడం కోసం జీవితాన్ని అర్పించారని మంత్రి తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వనజీవి రామయ్యకు ఏది అవసరమైతే ఆ సహాయం అందించడం జరిగిందని అన్నారు. సామాన్యులు మంచి పని సంకల్పం చేసుకొని చేస్తే ఏ స్థాయికి వెళ్తారో చెప్పేందుకు వనజీవి రామయ్య ఉదాహరణ అని అన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా ఆయన గుర్తుగా తలా ఒక మొక్క నాటి సంరక్షించాలని, అప్పుడు రామయ్య ఆత్మ శాంతిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తిని మనమందరం కొనసాగించాలని, ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు ప్రతి ఒక్కరూ పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగర కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

- వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు
- మరణ వార్త.. సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు





**ఖమ్మంరూరల్, నవభూమి, ఏప్రిల్ 12:** తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని.. కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావితరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు. అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు.. యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరా రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్, లింగాల రవికుమార్, కార్పొరేటర్ నిరంజన్, సీపీఐ నేత మౌలానా, బోడా వెంకన్న, పాపా నాయక్, మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తురాలికి తృటిలో తప్పిన ప్రమాదం



భద్రాచలం ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:-ఓ భక్తురాలు సీతారామచంద్ర స్వామి దర్శనం అనంతరం రాత్రి కావడంతో స్వామివారి లడ్డు ప్రసాదాలు విక్రయించే మండపం సమీపంలో నిద్రిస్తున్న భక్తురాలిపై కాకినాడకు చెందిన ఓ వ్యక్తి కారు దూసుకుపోవడంతో చేతికి చెవికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఆమెని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ఈ మధ్యనే రాముల వారి కళ్యాణం భక్తులు ఎక్కువ శాతంలో రాముల వారి దర్శనంకు వస్తున్నారని అటువైపు వెళ్లే వెహికల్స్ నిషేధించిన. నియంత్రణ చేసే సిబ్బంది అక్కడ లేకపోవడం ఈ ఘటనలో దేవస్థానం సిబ్బంది నిర్లక్ష్యం వలన జరిగిందని పెద్ద ప్రమాదం తప్పిందని అక్కడ భక్తులు, స్థానిక ప్రజలు వాపోయారు

## వనజీవి రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ ఎంపీపీ జల్లిపల్లి

### పచ్చని చెట్టు ప్రాణం విడిచింది



అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 12 నవభూమి: కోటి కి పైగా మొక్కలు నాటి ప్రకృతి ప్రేమికుడిగా పేరుగాంచిన వనజీవి రామయ్య అనారోగ్యంతో కన్నుమూసారు. 2017 లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డ్ తో గౌరవించిన ఖమ్మం జిల్లా వాసి, మారెమ్మగుడి సమీపంలో నివసించే పద్మశ్రీ వనజీవి రామయ్య అనారోగ్యంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారనీ, వనజీవి రామయ్య భౌతికంగా మన నుంచి దూరమైన, వారు నాటిన ప్రతి మొక్క, పెంచిన ప్రతిచెట్టు, కదిలే కొమ్మ, వీచే గాలి, ఆయనను అనుక్షణం గుర్తుచేస్తూనే ఉంటాయని, నిస్వార్థమైన వారి ఆశయం ఆక్సిజన్ లా, వారి ఆచరణ పచ్చని చెట్టులా, భవిష్యత్తు తరాల పర్యావరణ పరిరక్షణ ఆలోచనలకు బాటలు వేయాలని కోరుకుంటూ.. వనజీవి రామయ్య గారికి బాధాతప్త హృదయంతో అశృనివాళినీ తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి

## కాంగ్రెస్‌పై వివక్ష చూపుతున్న జిల్లా మైనార్టీ అధికారి

### కాంగ్రెస్ మైనారిటీ నాయకుల ఆరోపణ



కొత్తగూడెం ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంగ్రెస్‌పై వివక్ష చూపుతున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు గౌస్ ఆరోపిచారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన సదస్సు ఎప్పుడో నిర్వహించాల్సి ఉండగా ఆన్లైన్ ప్రక్రియ ముగుస్తున్న క్రమంలో సదస్సు పెట్టడంపై నిలదీస్తామని, తమను ఈ సదస్సుకు ఆహ్వానించలేదని వివరించారు. ఈ వివక్ష ధోరణి మార్చుకోకపోతే త్వరలో జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని గౌస్ తెలిపారు.

# కోటి మొక్కల ప్రదాత మరణం...

- ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- వనజీవి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన






ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 12: కోటి మొక్కల ప్రదాత...పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య అకాల మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణకు దశాబ్దాల కాలంగా కృషి చేశారని కొనియాడారు. కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ ప్రేమికులకు ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడిని కోల్పోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన భార్య జానమ్మకు , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే

- శ్రీశ్రీశ్రీ గుండాల సాయమ్మతల్లి చుక్కబోనం, ఘనంకుండ



కొత్తగూడెం ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:: చైత్ర శుద్ధ పూర్ణిమ శనివారము సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీ శ్రీ గుండాల సాయిమ్మ తల్లికిచుక్కబోనం, ఘటంకుండ కార్యక్రమాలు నిర్వహించారు పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర దేవాలయం నుండి బోనాలు, శివశక్తుల పూనకాలతో, డప్పు వాయిదాలతో అమ్మవారి నైవేద్యమైన చుక్క బోనాన్ని అమ్మవారిని సమర్పించేందుకు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మవారి గుడి వద్దకు కాలినడకన భక్తులు బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు ఈ సందర్భంగా పూజా రవికుమార్ మాట్లాడుతూ....అమ్మవారి విగ్రహం 9వ ఇంక్లైన్ గ్రామంలో మట్టిలో కూరుకుపోయి. ఉండగా అమ్మవారి వాక్కును అందుకున్న రవికుమార్ అయ్యగారు రుద్రంపూర్ రెండు వజ్రాల కొండల నడుమ దాదాపు 25సం౹౹ఎరాల క్రితం అమ్మవారిని ప్రతిష్ఠించి పూజలు చేస్తు, సేవ చేస్తున్నాను అని. పెనగడప మహాలక్ష్మీమ్మ ,రాఘవపురం అంకమ్మతల్లి, గుండాల సాయమ్మ తల్లి అక్కా చెల్లెళ్ళు, ప్రతి సంవత్సరం ఇలా అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు, శనివారం ఉదయం పూజారి రవికుమార్, భక్తులు పంచలోహ లతో నూతనంగా ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని, పూజారులు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి మొక్కలు చెల్లించుకున్నారు.

### భట్టి విక్రమార్క పట్టుదలతో

# జమలాపురం డబల్ రోడ్డు నిర్మాణం పూర్తి: సుధాకర్ రెడ్డి





ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రియల్12: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృషి, పట్టుదలతో ఎర్రుపాలెం-రాజుపాలెం డబల్ రోడ్డు నిర్మాణపనులు పూర్తయ్యా యని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డిఅన్నారు.శని వారం స్థానిక నాయకులతో కలిసి డబల్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రుపాలెం నుండి ఆంధ్ర సరిహద్దు రాజుపాలెం వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి భట్టి విక్రమార్క 25 కోట్లు మంజూరు చేయించి,నిర్మాణ పనులు వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టి త్వరలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయడం తో ఈ గ్రామాల ప్రజల దశాబ్దాల కల నెరవేరిందన్నారు.తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందినజమలాపురంశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల రవాణా సదుపాయానికి డబల్ రోడ్ అందుబాటు లోకి వచ్చిందన్నారు.దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం జరిగిందని ఇప్పటి వరకు సింగల్ రోడ్డుగా ఉండడంతో ప్రమాదకరంగా ఉండేదని,డబల్ రోడ్డు మంజూరు చేసి రోడ్డును పూర్తి చేసినందుకు భక్తుల రాకపోకలకు ఎటువంటి ప్రమాదాలు లేకుండా ప్రయాణం సాగుతుందని సుధాకర్ రెడ్డి తెలిపారు.భట్టి విక్రమార్క కృషి ఫలితంగా ప్రజా ప్రభుత్వంలో లక్షలాది స్వామి వారి భక్తుల,ఈ ప్రాంతరైతుల,ప్రజలు డబల్ రోడ్ చిరకాల కోరిక నెరవేరిందని మరి కొద్ది రోజుల్లోనే డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క ఆధ్వర్యంలో రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరగనున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంచర్ల వెంకట నరసయ్య,వేముల వెంకటేశ్వర రావు,దేవరకొండ రాజీవ్ గాంధీ,శ్రీను, బాబురావు,బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన ఇద్దరు చిన్న పిల్లలు క్షేమం

### 24 గంటల్లో క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన కెపిహెచ్బి పోలీసులు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 11, నవభూమి ప్రతినిధి:** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు చిన్న పిల్లలు అదృశ్యమైన ఘటనపై తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు అప్రమత్తమయ్యారు. కేసు నమోదైన 24 గంటల వ్యవధిలోనే వారిని కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద గుర్తించి భద్రంగా తల్లిదండ్రులకు అప్పచెప్పారు. కాగా ఈ నెల 10న ఇద్దరు చిన్నారులు గణేష్ నాయిక్(13), వాదిత్య రాకేష్ నాయిక్ (10) లు తప్పిపోవడంతో కేస్ నమోదు చేశారు. (క్రైం నెం. 478/2025, సెక్షన్ 137(2)

ఐతే పిల్లలు కనిపించకుండా పోవడంతో కేసు నమోదైన వెంటనే పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు ప్రారంభించారు. వివిధ ప్రదేశాల్లో ఉన్న సీసీ టీవీ ఫుటేజ్‌లు పరిశీలించడం, స్థానిక వర్గాల సమాచారం సేకరించడం వంటి అనేక మార్గాల్లో పోలీసు బృందాలు పనిచేశాయి. ఈ నిఘా చర్యల్లో భాగంగా పోలీసులు కీలక ఆధారాలు సేకరించగలిగారు. ఈ ఆధారాల ఆధారంగా పిల్లల కదలికలను గుర్తించి, కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద వారిని సురక్షితంగా గుర్తించారు. వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై కె పి హెచ్ బి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మాట్లాడుతూ..పిల్లలు కనిపించకపోతే వారి కుటుంబ సభ్యులు ఎంత ఆందోళన చెందారో మాకు తెలుసు. అలాంటి పరిస్థితుల్లో 24 గంటలలోపే పిల్లలను క్షేమంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించగలగడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన: మాజీ మెయిల్ నీలా గోపాల్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి).** హనుమాన్ జయంతి సందర్భంగా నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ,మాజీ డిప్యూటీ మేయర్,ఆలయ చైర్మన్ ధనరాజ్ యాదవ్ ,యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ జాయింట్ సెక్రటరీ,యువ నాయకులు తలారి సాయి ముదిరాజ్,ఆనంద్ రెడ్డి,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయండి

■ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య







**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 12 :** వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 27న జరిగే బి ఆర్ యస్ రజితోత్సవ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి మున్సిపాలిటీ, సత్తుపల్లి మండల, బీఆర్ఎస్ ముఖ్య నాయకుల తో సమావేశం పట్టణం లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ వెంకట వీరయ్య ముందుగా ముందుగా ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ సమావేశానికి వచ్చిన నాయకులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. 27 న జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ముఖ్య కార్యకర్తలు తరలిరావాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రజిత ఉత్సవ సందర్భంగా ప్రతి వార్డులోనూ పార్టీ జెండా ఎగరవేయాల న్నారు. గ్రామాల్లో రజిత సంబరాలు జరపాలున్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఇన్ని రోజుల్లో అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిలు నాకించే విదంగా వారి పాలన ఉందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం తప్ప కొనుగోళ్లు లేవని తెలిపారు. సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వ ఖజానా లో వేసుకుని ఇతర అవసరాలకు వాడుతున్నారన్నారు. మనం అధికారంలో ఉన్నప్పుడు మన నిధులు మన ప్రాంతానికే ఉపయోగించేవాళ్ళమన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందన్నారు. నిధులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు మందగించాయన్నారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక అధికారులను దిక్కులు చూస్తున్నారన్నారు. బిఆర్ఎస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు కళా విహీనంగా మారాయి అన్నారు. పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేదన్నారు. హెచ్ సి యు లో పర్యావరణం ప్రమాదం లో పడిందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమన్నారు. ఇప్పుడు కళ్యాణ లక్ష్మి లేదు,షాది ముబారక్ లేదన్నారు. అధికారం లోకి రావడం కోసం దళితులకు,రైతులకు మాయమాటలు చెప్పిరన్నారు. పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదామనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి సారించడం లేదన్నారు. రైతు బంధు లేదన్నారు. రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదన్నారు. ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని సండ్ర ప్రశ్నించారు. వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదన్నారు. ప్రజలు, రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్, కేటీఆర్ మాత్రమేనని వివరించారు. అనంతరం రజితోత్సవ సభలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల ముఖ్య నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

■ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వం

■ మతోన్మాద పాలకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కొత్తగూడెం ఏప్రిల్ 12 నవభూమి ప్రతినిధి:** వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రామవరం లో ముస్లింలు నిరసన తెలిపారు, అనంతరం ముస్లిం మైనారిటీ నాయకులు ఫహీమ్ దాదా మాట్లాడుతూ భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు,లతో నూట నలభై ఏడు కోట్ల(147) మంది భారతీయులను ఒక పార్టీ పైకి తెచ్చిన మన రాజ్యాంగ స్ఫూర్తిని విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలన సాగుతుందని పార్లమెంట్ లో ఉన్న మంద బలంతో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న కేంద్ర సర్కారుపై తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుందని ఆయన అన్నారు వాక్ఫ్ సవర్ణ బిల్లుతో ముస్లిం పెద్దలు దానం చేసిన స్థలాలు వాక్ఫ్ బోర్డుకు చెందకుండా చేయాలనే కుట్ర చేస్తుందని ఒక మతానికి సంబంధించిన బోర్డులో ఇష్టానుసారంగా సవరణ చేయడం సరైనది కాదని 370 యాక్టు త్రిబుల్ తల్లా ఇజాబ్ విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాద పాలకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ కార్యక్రమంలో, ఖయ్యూమ్,జమీల్, జలీల్, జానీ, తోత, రసూల్,సలీం, అలీం, జమీల్, అజీమ్,అర్జున్, అన్వార్, మొయిన్,అనీజ్, బాజీ,అమాన్, అషు, బాషా, తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్‌ది అలుపెరుగని పోరాటం

**మధిర-నవభూమి :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అలుపెరుగని పోరాటం చేశారని, ముఖ్యమంత్రిగా పదేళ్లు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని తీర్చిదిద్దారని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. వరంగల్‌లో ఈ నెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు సిరిపురం గ్రామంలో వాల్ రైటింగ్ చేస్తూ శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా కమల్‌రాజు బ్రష్ పట్టి కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు రాశారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ ప్రాణాలకు తెగించి పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించారని, రైతులు, నిరుపేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవాలకు ఊరూరు నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బొగ్గుల భాసర్‌రెడ్డి, చావా వేణు, చిత్తారు నాగేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కనకపుడి బుచ్చయ్య, కోన నరేందర్‌రెడ్డి, గుర్రాల పెద్ద సైదిరెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శ్రీనివాస్‌రావు, పల్లపాటి కోటేశ్వరరావు, ఆళ్ల నాగబాబు, పరిశ శ్రీనివాసరావు, రామాల ముకోటి, చారి, పెయింటర్ భాసర్, కనకపొడి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.